క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కెరమెరి: మండల కేంద్రంలో విద్యుత్ సరఫరాలో సోమవారం అంతరాయం కలుగుతుందని ఏఈ రమేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. 33 కేవీ కేరమెరి ఫీడర్ మరమ్మతుల కారణంగా ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ పరఫరాలో కోత ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

రెబ్బెన: మండల కేంద్రంలోని పలు కాలనీలకు సోమవారం విద్యుత్ సరాఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ ఇమ్రాన్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ మరమ్మతుల కారణంగా మండల కేంద్రంలోని ఆదర్శకాలనీ, ఎన్టీఆర్ కాలనీ, శ్రీరామ కాలనీ, బృందావన కాలనీతో పాటు ప్రధాన రహదారి ప్రాంతంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు విద్యుత్ సరాఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు.

దుప్పట్లు పంపిణి

ఆసిఫాబాద్అర్బన్: బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం జిల్లా కేంద్రంలో బీజేపీ నాయకులు పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అదే విధంగా ఆయోధ్యలో శ్రీరాముడి జన్మదినోత్సవాల కార్యక్రమంలో భాగంగా జన్కాపూర్‌లోని కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు బోనగిరి సతీష్‌బాబు, ఖాండ్రె విశాల్, ఆర్ఎస్ఎస్ ఖండ వ్యవస్థ ప్రముఖ్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

సిర్పూర్(టి): మండల కేంద్రంలోని రైతు వేదికలో ఈనెల 7న సోమవారం ఉదయం 11 గంటలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. సిర్పూర్(టి) ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు, ఎమ్మెల్సీ దండె విఠల్‌లు హాజరై లబ్ధిదారులకు అందజేస్తారన్నారు.

ఘనంగా మాజీ మంత్రి సీఆర్ఆర్ జయంతి

కైలాస్‌నగర్: మాజీ మంత్రి చిలుకూరి రామచంద్రారెడ్డి జయంతి వేడుకలను కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రజాసేవ భవన్‌లో నాయకులు, కార్యకర్తలు సీఆర్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం పాటుపడిన నాయకుడిగా సీఆర్ఆర్ గుర్తింపు తెచ్చుకున్నారని మున్సిపల్ మాజీ చైర్మన్ దిగంబర్ రావు పాటిల్ పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. రిమ్స్ ఆస్పత్రి కోసం సీఆర్ ఆర్ ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంతోష్ రావు, పట్టణ అధ్యక్షుడు నగేశ్, నర్సింగ్, సామ రూపేష్ రెడ్డి, భోజారెడ్డి, సుధాకర్ గౌడ్ పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో ఆవు మృతి

నేరడిగొండ: మేత కోసం వెళ్లిన ఆవు వాగులో నీళ్లు తాగుతుండగా విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందిన ఘటన ఆదివారం మండలంలోని కుంటాల(కె) గ్రామంలో చోటుచేసుకుంది. విశ్లావత్ వినోద్ కుమార్‌కు చెందిన ఆవు మేత కోసం వెళ్లి గ్రామ సమీపంలోని వాగులో విద్యుత్ ఘాతానికి గురై మృతిచెందినట్లు రైతు వాపోయాడు. కొంతమంది రైతులు పంటలకు నీరందించేందుకు వాగులో విద్యుత్ పంపుసెట్లు వేశారు. అయితే వాటి విద్యుత్ తీగలు తగిలి మృతి చెందినట్లు తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

సన్మానం

నార్నూర్: ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైనా పెందూర్ సంతోష్‌ను ఆదివారం గాదిగూడ మండలంలోని లొకారి(కే) గ్రామంలో ఆదివాసీ విద్యార్థి మండల శాఖ, ఎస్ఎఫ్ఐ సంఘాలతో పాటు హ్యూమన్ రైట్స్ అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మరప గంగారాం, కుంరం సలాం పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ తీగలు



ఆసిఫాబాద్‌రూరల్: మండలంలోని అప్పపల్లి గ్రామంలో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా మారాయి. ఇళ్లకు సమీపంగా ఉండదంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులకు చెప్పినా.. పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు.

వైభవంగా రాములోరి కల్యాణం



రెబ్బెన: విగ్రహాలను తీసుకువెళ్తున్న భక్తులు



రెబ్బెనలో తాళిబొట్టు చూపిస్తూ..



చింతలమానెపల్లి: ఖర్జెల్లి ఓంకార ఆశ్రమంలో..



సిర్పూర్(టి): కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు



కౌటాల: కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు



దహెగాం: కల్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులు



కెరమెరి: శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు



కెరమెరి: మంగళసూత్రం చూపిస్తున్న అర్చకుడు



బెజ్జూర్: విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్తున్న భక్తులు



కాగజ్‌నగర్‌రూరల్: కల్యాణ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ విఠల్

జిల్లా వ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాములోరి కల్యాణం సందర్భంగా భక్తులు పట్టువస్త్రాలను శోభాయాత్రగా తీసుకువచ్చి సమర్పించారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ వైభవోపేతంగా పరిణయ ఘట్టం నిర్వహించారు. సాయంత్రం సీతారాముల పల్లకిని ఊరేగించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఆయా మండల కేంద్రాల్లో ఎమ్మెల్సీ దండె విఠల్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాలు రామనామస్మరణతో మార్మోగాయి. ఉదయం నుంచే ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

– సాక్షి, నెట్‌వర్క్

ఆలయాల అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్సీ దండే విఠల్



పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ దండే విఠల్

బెజ్జూర్: సిర్పూర్ నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అతి పురాతనమైన శ్రీ రంగనాయక ఆలయంలో సీతారాముల కల్యాణ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలోని శ్రీ రంగనాయక ఆలయ అభివృద్ధికి నిధులు వచ్చే విధంగా చూస్తానన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో పాల్గొన్నారు. ఆయన వెంట జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సిడాం గణపతి, సహకార సంఘం చైర్మన్ ఓంప్రకాష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ శ్రీవర్ధన్, కొంద్ర జగ్గా గౌడ్, కొడుప విశ్వేశ్వర్ పాల్గొన్నారు.

గాంధీ విగ్రహావిష్కరణ



గాంధీ విగ్రహం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌బాబు, ఎమ్మెల్సీ విఠల్

పెంచికల్‌పేట్: మండలంలోని సంజీవనగర్ గ్రామంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆదివారం ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు, ఎమ్మెల్సీ దండె విఠల్ ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ స్వాతంత్య్ర పోరాటంలో గాంధీ చేసిన సేవలు వెలకట్టలేనివని అన్నారు. భావితరాలకు ఆయన పోరాటం తెలిసేలా విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సముద్రాల రాజన్న, రాచకొండ కృష్ణ, ఘనపురం నగేష్, చిలువేరు భాస్కర్, సంతోష్, సత్యన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

9న ఆలయ భూముల వేలం

సిర్పూర్(టి): మండల కేంద్రంలోని శ్రీబాలాజీ వేంకటేశ్వర ఆలయం భూములకు ఈ నెల 9న నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కారం హన్మంతు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ భూములు ఒక్క సంవత్సరం కౌలు కోసం ఆసక్తి గల రైతులు రూ.5వేలు చెల్లించి ఆలయంలో నిర్వహించే వేలంలో పాల్గొనాలని కోరారు.

కొండగట్టుకు అభిమాని పాదయాత్ర



గంగారాంకు హనుమాన్ జెండా అందించి పాదయాత్ర ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

రెబ్బెన: మండలంలోని పులికుంట గ్రామానికి చెందిన ఇప్ప గంగారాం బీఆర్ఎస్ పార్టీకి, ఎమ్మెల్యే కోవ లక్ష్మికి వీర అభిమాని. గత అసెంబ్లీ ఎన్నికల్లో కోవ లక్ష్మి ఎమ్మెల్యేగా గెలిస్తే హనుమాన్ మాల వేసుకుని కొండగట్టుకు పాదయాత్రగా వస్తానని మొక్కుకున్నాడు. గంగారాం కోరుకున్నట్లుగానే కోవ లక్ష్మి ఎమ్మెల్యేగా గెలుపొందారు. గత సంవత్సరమే మొక్కు తీర్చుకోవాల్సి ఉండగా అనివార్య కారణాలతో హనుమాన్ మాల వేసుకోలేకపోయాడు. ఈ ఏడాది 41 రోజుల హనుమాన్ దీక్ష తీసుకోగానే.. మొక్కు తీర్చుకునేందుకు కొండగట్టు వరకు పాదయాత్ర చేపట్టాడు. ఈ పాదయాత్రను జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే కోవ లక్ష్మి నివాసం నుంచి ప్రారంభించాడు. ఆదివారం ఎమ్మెల్యేను కలిసి ఆశీర్వాదం తీసుకున్నాడు. సుమారు 170 కిలోమీటర్ల దూరంలోని కొండగట్టుకు ఈ నెల 11వ తేదీన చేరుకుంటానని గంగారాం తెలిపాడు.

సమస్యలకు నిలయం ‘శంకర్‌లొద్ది’

- కనీస సౌకర్యాలు కరువు
- రోడ్డు నిర్మాణంలో నిర్లక్ష్యం
- పట్టించుకోని అధికారులు, పాలకులు



శంకర్‌లొద్ది గ్రామం

కెరమెరి: మండలంలోని శంకర్‌లొద్ది గ్రామంలో 50 కుటుంబాలు నివసిస్తున్నాయి. 256 మంది జనాభా ఉంది. కెరమెరి నుంచి 20 కిలో మీటర్ల దూరంలో ఉన్న గ్రామానికి వెళ్లేందుకు కనీసం రోడ్డు సౌకర్యం లేదు. కరంజి వాడ గ్రామం వరకు బీటీరోడ్డు ఉన్నప్పటికీ తరువాత 6 కిలో మీటర్లు పూర్తిగా కచ్చా రోడ్డు ఉంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతు న్నారు. పూర్తిగా మట్టి రోడ్డు కావడంతో చినుకులు కురిసినా దారంతా బురదమయంగా మారుతుంది.


బడి, గుడి లేదు..

అంత పెద్ద గ్రామమైనప్పటికీ బడి లేదు. తెలంగాణ ప్రభుత్వం పాఠశాల ఏర్పాటు చేయలేదు. ఉన్న విద్యార్థులు మహారాష్ట్ర పాఠశాలకు వెళ్తారు. గతంలో ఓ ఇంట్లో పాఠాలు బోధించేవారు. కాని విద్యార్థులు చాలా మంది మహారాష్ట్ర పాఠశాల వైపు మొగ్గు చూపంతో మన పాఠశాలలో విద్యార్థులు వచ్చేవారు కాదు. ప్రస్తుతం మారుతున్న పరిణామాల దృష్ట్యా తెలంగాణ ప్రభుత్వం విద్యాభివృద్ధికి చేస్తున్న కృషితో తెలుగు నేర్చుకునేందుకు అక్కడి విద్యార్థులు ఇష్టపడుతున్నారు. కాని బడే లేపోవడంతో అది సాధ్యం కావడం లేదని అక్కడి వారు చెబుతున్నారు.

రేషన్ సరుకులకు తిప్పలే

రేషన్ ద్వారా లభించే బియ్యం తీసుకురావాలంటే ఆరు కిలో మీటర్ల దూరంలోని పరంధోళి గ్రామానికి వెళ్లాల్సిందే. గతంలోనూ నిత్యావసర సరుకులు తేవడంతో చాలా ఇబ్బంది అవుతుందని అధికారులకు విన్నవించినప్పటికీ పట్టించుకోలేదని గ్రామస్తులు వాపోతున్నారు. 30 కిలోల బియ్యానికి రూ. 30 వెచ్చిస్తే ఆటోకి అద్దె రూ. 50 ఇవ్వాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

బీటీరోడ్డు నిర్మించాలి



ఏళ్ల కాలం నుంచి బీటీ రోడ్డు నిర్మించాలని అధికారులను వేడుకుంటున్నాం. అయినా ఎలాంటి స్పందన లేదు. దీంతో నడకకు చాలా కష్టమవుతుంది. ఘాట్‌రోడ్డులో వాహనాలు నడవడం చాలా ఇబ్బంది.

– కాంబ్లె మధుకర్, శంకర్‌లొద్ది

నిత్యావసరాలకు ఇబ్బందే



నిత్యావసర సరుకులు రేషన్ షాపు నుంచి తీసుకరావాలంటే చాలా ఇబ్బందిగా మారింది. దూరాభారం అధికం కావడంతో నేరుగా రేషన్ సరుకులు ఇక్కడే ఇచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి.

– సుశీలబాయి, శంకర్‌లొద్ది

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

- మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు

నార్నూర్: భారత రాజ్యాంగాన్ని పరిరక్షణ అందరి బాధ్యత అని మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. ఆదివారం గాదిగూడ మండలంలోని కొత్తపల్లి-(జీ), మేడిగూడ గ్రామాల్లో నిర్వహించిన జైబాపు, జైభీం, జైసంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నియంతృత్వ, అప్రజాస్వామిక పాలన కొనసాగిస్తున్న బీజేపీ ప్రభుత్వ విధానాలను ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలకు సరైనా న్యాయం జరగాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో గాదిగూడ మండలాధ్యక్షుడు గెడం పరుసురాం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సోయం మారోతి, తదితరులు పాల్గొన్నారు.

తలమడుగు: కేంద్రంలోని బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు జరుగుతున్నాయని, ఆర్ఎస్ఎస్ ఆలోచన విధానంతో రాజ్యాంగంలోని హక్కులను కాలు రాస్తున్నారని బోథ్ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆడే గజందర్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. ఆదివారం ఉండం గ్రామం నుంచి సుంకిడి వరకు జై బాపు జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి



జెండా ఆవిష్కరిస్తున్న ముదిరాజ్‌లు

ఆదిలాబాద్‌రూరల్: రాష్ట్రంలో అత్యధిక సామాజిక వర్గంగా ఉన్న ముదిరాజులు రాజ్యాధికారం లక్ష్యంగా ముందుకు సాగుతూ.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షుడు ధారవేణి రాము, ప్రధాన కార్యదర్శి దార్ల రవి పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని శాంతినగర్ చౌరస్తాలో ముదిరాజ్ సంఘం జెండావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బీసీ జనాభాలో ప్రథమ స్థానంలో ఉన్న ముదిరాజులకు అన్ని రాజకీయ పార్టీలు అన్యాయం చేస్తున్నాయని మండిపడ్డారు. ముదిరాజులు ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. ఉగాది నుంచి ప్రారంభమైన జెండా ఆవిష్కరణ కార్యక్రమం జూన్ వరకు నిరంతరంగా సాగుతుందన్నారు. కార్యక్రమంలో అఖిల భారత పోలీస్ సమాజ్ జాతీయ కార్యవర్గ సభ్యులు నారాయణ, సలేంద్ర శివయ్య, బొజ్జ నారాయణ, బొమ్మెన లక్ష్మన్న, నగేశ్, రాజేష్, వెంకటి, పోచన్న పాల్గొన్నారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ వేడుకలు



ఆవిర్భావ వేడుకల్లో నాయకులు



మాట్లాడుతున్న యెలగతి సుచిత్



జెండా ఆవిష్కరిస్తున్న సురేశ్‌నాయక్



జెండా ఎగురవేస్తున్న నాయకులు

వాంకిడి: మండల కేంద్రంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల అధ్యక్షుడు చీడర్ల నరేశ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఎగరవేశారు. అనంతరం బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి యెలగతి సుచిత్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బీజేపీ అవతరించిందన్నారు. కార్యక్రమంలో నాయకులు మండోకర్ వికాస్, కిసాన్ మోర్చా మారుతి, రామగిరి విశాల్, దుర్గం అక్షయ్, గణేష్, సాయి కిరణ్, సదాశివ్ పాల్గొన్నారు.

లింగాపూర్: మండలంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో బీజేపీ నాయకులు పార్టీ జెండాను ఎగువేశారు. కార్యక్రమంలో నాయకులు అశ్విన్, హిరామన్, రవీందర్, సచిన్, వికాస్, ఆకాశ్, తదితరులు పాల్గొన్నారు.

దహెగాం: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఆదివారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు రాపర్తి ధనుంజయ్ ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుందన్నారు. అన్నివర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు.

రెబ్బెన: మండల కేంద్రంలో ఆదివారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు మల్రాజు రాంబాబు పార్టీ జెండా ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోదీ నాయకత్వంతో బీజేపీ ప్రభుత్వం కొనసాగుతుండటంతో సుస్థిర పాలన సాగుతోందని అన్నారు. అవినీతి, అక్రమాలు, కుంభకోణాలు లేని బీజేపీ ప్రభుత్వంతో దేశం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందన్నారు. రాష్ట్రంలో సుస్థిర పాలన సాగాలంటే బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పసుపులేటి మల్లేష్, మండల మధూకర్, శ్రీకాంత్, రమేశ్, మహేశ్, రాజేశ్, తదితరులు పాల్గొన్నారు.

కౌటాల: బీజేపీతోనే అన్ని ప్రాంతాల అభివృద్ధి సాధ్యమని బీజేపీ మండలాధ్యక్షుడు కుంచాల విజయ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం ఎదుట ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. భారతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు నారులే వాసుపటేల్, దుర్గం మోతిరాం, బూర్ల రవిందర్, ఆదే చందు, ఎల్ములే మధుకర్, మితున్ కవిరాజ్, భూమయ్య పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

బెజ్జూర్: మండల కేంద్రంలో ఆదివారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల అధ్యక్షుడు జాడి తిరుపతి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. భారతమాత చిత్రపటానికి పూలమాలవేసి బీజేపీ జెండా ఆవిష్కరించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు జాడి దిగంబర్, వసీ ఉల్లా ఖాన్, గూడ రాకేశ్, కొండవీటి భాస్కర్ రాజు, నేరెళ్ల సంతోష్ కుమార్, శ్యాంసుందర్, కొల కిష్టయ్య, తిరుపతి, సద్మేక జగదీష్, కొట్రంగి వసంత్, నెల్లి మహేశ్ పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి



మాట్లాడుతున్న నాయకులు

బెజ్జూర్: భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం అందరిపై ఉందని కాంగ్రెస్ మండల కమిటీ నాయకులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. సోమవారం ఉదయం 7 గంటలకు మండలంలోని తలాయి, భీమారం, తిక్కపల్లి, పాపన్నపేట్, గబ్బాయి, ఏటిగూడ గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.